తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

12 నవంబర్ 2025

పేజీలు : 10

## 'మౌలానా' సేవలు

# మరువలేనివి





- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 11 (జనం సాక్షి) :** దేశ విద్యారంగ అభివృద్ధికి పునాది వేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సమాజ, దేశ అభివృద్ధికి అంకిత భావంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. స్థానిక అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, నాయకులు పాల్గొన్నారు.

### విద్యారంగానికి పెద్దపీట వేసింది అబ్దుల్ కలాం ఆజాదే

**వనపర్తి బ్యూరో నవంబర్ 10 జనంసాక్షి**

దేశ విద్యా రంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు.భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుం దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొని యాడారు. మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరై మౌలానా చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్‌తో పాటు మిగతా 2లో..



# పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ
- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలన

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11(జనం సాక్షి)**

ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన పుల్కల్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం వివరాలు ఇప్పటివరకు తూకం వేసి మిల్లులకు పంపిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం సరైన తేమ శాతం ఉన్న ధాన్యం తూకం వేసి వెంటనే మిల్లులకు పంపించాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఆర్పిఎం ఎక్కువగా ఉంచి హార్వెస్టర్లు నడిపేలా అవగాహన కల్పించాలని తాసిల్దార్‌కు సూచించారు. ఆర్పిఎం ఎక్కువగా మిగతా 3లో..

# లైసెన్స్ పొందకుండా వాహనాలు నడపవద్దు

- ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవడమే కాకుండా ఖచ్చితంగా పాటించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి. : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో నవంబర్11 జనంసాక్షి**

18 సంవత్సరాల వయస్సు నిండకుండా, లైసెన్స్ పొందకుండానే వాహనాలు నడపవద్దని, సరైన శిక్షణ పొందకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మం గళవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవతో ఐడిఓసి సమావేశ మందిరములో వన పర్తి పట్టణంలోని కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత



రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు ఎట్టిపరిస్థితిలో నడపవద్దని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు మిగతా 10లో..



# పాఠ్య పుస్తకాలను తరలిస్తున్న ఆటో బోల్తా

**నలుగురు విద్యార్థులకు గాయాలు**

**ఒకరి పరిస్థితి ఆందోళనకరం**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 11(జనంసాక్షి):** పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని సాతాపూర్‌లో దారుణం చోటు చేసుకుంది. పాఠ్యపుస్తకాలు తరలించడం కో సం పాఠశాలలో చదువు తున్న విద్యార్థులను హమాలీలుగా వినియో గించు కున్నారు. పాఠ్య పుస్తకాలను ఆటోలో తరలిస్తున్న క్ర మంలో ప్రమాదవ శాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం లో చోటుచేసుకుంది. మిగతా 5లో..

# అప్పిచ్చి తెచ్చుకున్న ముప్పు



- మహిళ హత్య కేసును చేధించిన పోలీసులు
- బెట్టింగ్ అలవాటు పడి హత్యలు చేస్తున్న యువకుడు
- కటకటాల పాలైన యువకుడు
- హత్య దొంగతనం కేసుల్లో యువకుడు రిమాండ్
- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని షేరెల్లి వీధిలో లక్ష్మీ అనే మహిళ హత్య కేసులో ప్రధాన నిందితుడు రామిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో జిల్లా ఎస్పీ హత్య కేసు వివరాలను వెల్లడించారు. ఆన్లైన్ బెట్టింగ్ లకు, గేమ్స్‌లకు బానిసై అక్రమంగా డబ్బులు సంపా దించాలనే ఉద్దేశ్యంతో మహిళ మెడలోని బంగారు గొలుసును దొంగలించాలని నిర్ణయించుకుని మహిళను హత్య చేసి మహిళ మెడలో వున్న బంగారు పుస్తెలతాడును దొంగలించినట్టు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మిగతా 8లో..



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, నవంబర్ 11(జనం సాక్షి)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. పుల్కల్ మండలం గొంగ్లూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం స్థాయినిబట్టి వెంట వెంటనే బిల్లులు మంజూరయ్యేలా అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు. మండలానికి మంజూరైన ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం లో ఏ దశల్లో ఉన్నాయో అధికారులు అడిగితెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్‌డిఓ పాండు, సంబంధిత శాఖల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



**జడ్చర్ల, నవంబర్ 11 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శంకరాయపల్లి తండాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కౌన్సిలర్ చైతన్య చౌహాన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదవారి సొంతింటి కలను సాకారం చేసిందన్నారు. తొమ్మిదో వార్డులో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందనీ త్వరలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కుమ్మరి రాజు, రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, రఘు నాయక్, రాజు నాయక్, ప్రశాంత్, సందీప్, నాయకులు కోనేటి నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్థిక సాయం

**రేవల్లి, నవంబర్ 11 (జనంసాక్షి)**

గోపాల్ పేట్ గ్రామానికి చెందిన పూసల చిన్న బాలయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి, మృతుడి భార్యకు 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మైబూస్, రైతు బంధు సమితి అధ్యక్షుడు మన్యం నాయక్, సీనియర్ నాయకులు వెంకటేశ్, లక్ష్మణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# 'మౌలానా' సేవలు మరువలేనివి






అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని మౌలానా అజాద్ కు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జల్, డిపిఆర్ఓ సీతారాం నాయక్, డీఈవో అబ్దుల్ ఘని, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో మౌలానా జయంతి వేడుకలు**

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 11 (జనం సాక్షి)**

భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమ ంలో నాయకులు మాట్లాడుతూ అబుల్ కలామ్ అజాద్ ప్రవేశ పెట్టిన విద్యా రంగ సంస్కరణలు ప్రపంచ




దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఎన్నో విద్యా సంస్థల రూపకల్పనకు తన వంతు పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ, నాయకులు సాయిబాబా, పీర్ సాదిక్. బాలస్వామి. రాకేష్ పటేల్, ఖాదర్, పక్రు. నూరుల్ హసన్, అలీమ్, యాదయ్య, అంతయ్య, మోయీజ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

**విద్యారంగ అభివృద్ధికి సేవలు అందించిన అబుల్ కలామ్ ఆజాద్**

**- అదనపు కలెక్టర్ మాధురి**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11(జనం సాక్షి)**

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విశేష సేవలు అందించారని అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మాధురి హాజరై, మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ దూరదృష్టి ఫలితంగానే భారత దేశంలో విద్యా విస్తరణకు పునాదులు వేశారని, దేశ యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి విశాలాక్షి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్,లు కలెక్టరేట్ సిబ్బంది, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి**

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 (జనం సాక్షి)**

స్వాతంత్ర్య సమరయోధుడిగా,కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద ఆయన చిత్రపటానికి కలెక్టర్ బి. ఎం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్,బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పదేళ్లపాటు జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహాను భావుడని కొనియాడారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి జిల్లా అధికారి నిషిత, ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనారిటీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

**గద్వాలలో స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమాలు**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 (జనం సాక్షి)**

స్వాతంత్ర సమరయోధుడు,భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని గద్వాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఖలీమ్ ఆధ్వర్యంలో రాజీవ్ మార్గ్‌లో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. తరువాత స్మృతివనంలో సీనియర్ సిటిజన్ ఫోరమ్ అధ్యక్షులు మోహన్ రావు సమక్షంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన మోహన్‌రావు అబుల్ కలాం ఆజాద్ విద్యను సమాజ అభ్యున్నతికి ప్రధాన ఆయుధంగా భావించారు. వారి విజన్ ప్రకారం గద్వాల సంస్థానంలోనే 1948 లో బాలికల ఉన్నత పాఠశాల స్థాపించబడిందనీ, అది ఆ కాలానికి గొప్ప సంస్కరణ అని గుర్తుచేశారు. అనంతరం అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనలో భాగంగా 1948 లో ప్రారంభం అయినా బాలుర ఉన్నత పాఠశాలలో ని 100 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేసి విద్యకు ప్రోత్సాహం అందించారు. వడ్డే పారశురామ్,తెలుగు జయరాం,కౌసరబేగం, రవిరెడ్డి,రహ్మేతుల్లా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ గౌస్,ఎస్.పి. అచ్చున్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రుచి కరమైన భోజనాన్ని అందించాలి

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పేట కలెక్టర్**







**మక్తల్, నవంబర్ 11 (జనంసాక్షి)**
విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టర్ మక్తల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలె పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమయంలో పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి ( జాతీయ విద్యా దినోత్సవం) వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అజాద్ జయంతి గురించి స్పీచ్ లు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి సిలబస్ ఇప్పటివరకు ఎంత వరకు పూర్తి అయిందని విద్యార్థులను ద్వారా తెలుసుకున్నారు. ఏ సబ్జెక్ట్ చదవడానికి కష్టం అవుతుందని ప్రశ్నించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు తెలపగా అందులో 20 మంది విద్యార్థులు 550 పై మార్కులకు పైగా సాధిస్తామన్నారు. తర్వాత భోజన సదుపాయల పై కలెక్టర్ ఆరా తీశారు. రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తారని లేచాక ఏమి చేస్తారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఫ్యూచర్ ప్లానింగ్ గురించి ఒక్కొక్కరిని అడిగారు. ఏమేమి ఆటలు ఆడతారని ప్రశ్నించారు. స్లిప్ టెస్టులు పెడుతున్నారా? లేదా ? నాన్ వెజ్ తింటున్నారా లేదా అని, మెస్ కమిటీ ఉందా ? ఆ కమిటీ సభ్యులు ముందుగా భోజనం రుచి చూస్తున్నారా అని విద్యార్థులతో ఆరా తీశారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, రుచిని తెలుసుకునేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, వసతి గృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్ల రైతులకు సకాలంలో డబ్బులు అందాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో నవంబర్11 జనంసాక్షి**
వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రామం చేనేత కార్మికుల కాలనీలో ఐ.కే.పి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, మోజర్ల గ్రామంలోని వారాహి రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి రైస్ మిల్లు నుండి త్వరగా ట్రక్ షీట్ తెప్పించుకొని వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్‌లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో ఏవిధంగా అప్లోడ్ చేస్తున్నారో పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మోజర్ల వారాహి రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్ రైస్ మిల్లులో ధాన్యం దించుకుం టున్న విధానాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోనే అన్ని ప్రమాణాలు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని మిల్లుకు పంపిస్తున్నందున వెంటనే ధాన్యం దించుకొని ట్రక్ షీట్ వెంటనే కొనుగోలు కేంద్రానికి పంపించాలని సూచించారు. ధాన్యం మిల్లింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ మిల్లింగ్ ఆడించి త్వరగా ఎఫ్.సి. ఐ. కి అప్పగించాలని యజమానిని ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి విశ్వనా థ్, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయ క్, మండల వ్యవసాయ అధికారి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# క్రిస్టియన్ కాలనీలో ప్రజాబాట

**- నూతన డీటీఆర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు**
**- విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్**



**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 11 (జనం సాక్షి):**
కాలనీల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మంగళ, గురు, శనివారాల్లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా లోవోల్టేజ్ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. అందులో భాగంగా టౌన్-2 సెక్షన్ పరిధిలోని 48వ వార్డు క్రిస్టియన్ కాలనీలో విద్యుత్ ఆపరేషన్ ఎస్ఈ పీవీ రమేష్, డీఈఈ లక్ష్మణ్, ఏడీఈ తౌర్య నాయక్ లు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో లోవోల్డేజ్ సమస్య పరిష్కారం కోసం నూతన డీటీఆర్ పోల్ మౌంటెడ్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. లోవోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంతో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సీజే బెనహర్ విద్యుత్ అధికారులను ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల క్రిస్టియన్ కాలనీకి విద్యుత్ అధికారులు వచ్చినప్పుడులో వోల్టేజ్ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి నూతన ట్రాన్ ఫార్మర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యల ను పరిష్కారిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు పట్టణంలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు క్రిస్టియన్ కాలనీలో నూతన ట్రాన్ ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు విద్యుత్ అధికారులను సీజే బెనహర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ఆదిత్య, ఇతర ఉద్యోగులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

ఉంచితే ధాన్యంలో తాలు రాదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై హార్వెస్టర్ యజమానులకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని కోదండ రామా ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు రైతులకు నూతన పత్తి కొనుగోలు విధానంపైఅవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ, అధికారులకు మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు కిసాన్ కంపాస్ యాప్ స్లాట్ బుక్ చేసుకొని అందులో సూచించిన విధంగా నిర్ణీత సమయానికి సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలని సూచించారు. ఆర్డీవో పాండు ఉన్నారు.

## యూనియన్ బ్యాంక్ 107వ వార్షికోత్సవం




**మొగుడంపల్లి, నవంబర్ 11(జనం సాక్షి):**
మొగుడంపల్లి మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా "107"వ వార్షికోత్సవాన్ని స్థానిక బ్రాంచ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ, "107 ఏళ్ల విశ్వాసయాత్రలో యూనియన్ బ్యాంక్ దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ముద్రా లోన్లు, స్వయం ఉపాధి పథకాలు, రైతు రుణాల ద్వారా బ్యాంక్ సామాజిక బాధ్యతను నెరవేరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్థులు, వినియోగదారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## డిసిసిబిలో ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండాలి

**- బ్రాంచ్ మేనేజర్ మమత**

**రాయికోడు నవంబర్ 11 (జనం సాక్షి)** తమ బ్యాంకులోని ఖాతాదారులు అందరు తప్పకుండా వ్యక్తిగత వ్యక్తిగత భీమాను కలిగి ఉండాలని డిసిసి బ్యాంక్ రాయికోడు బ్రాంచ్ మేనేజర్ శ్రీమతి మమత స్పష్టం చేశారు. మండల పరిధిలోని ఇందూరు గ్రామానికి చెందిన బేగరీ మురారి అనారోగ్యంతో గథ కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడు రైకోడ్ డీసీసీ బ్యాంకులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ యోజన కింద 436 రూపాయల ఇన్సూరెన్స్ భీమ కలిగి ఉన్నాడు. ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కులు బ్యాంకు సూపర్వైజర్ రాములతో కలిసి మృతురాలి భార్య సుమిత్రకు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మమత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బ్యాంకులో తప్పకుండా వ్యక్తిగత భీమాను కలిగి ఉండాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఇందూర్ సీఈవో విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**కృష్ణ, నవంబర్ 11 (జనం సాక్షి):**



కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో రెండు వరి కొనుగోలు కేంద్రాన్ని, మురహరిదొడ్డి లో, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఈ కేంద్రం నుంచి ఇప్పటి వరకు 1776 ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడం జరిగిందని సిబ్బంది చెప్పారు. అన్ని కేంద్రాలలో తప్పనిసరిగా వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, కొనుగోళ్లకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రతి అధికారి స్థానికంగా ఉండాలన్నారు. సన్న రకం బియ్యం బస్తాలపై ఎస్ అని రాయాలన్నారు. అలాగే సంచులలో ధ్యానం నింపిన తరవాత ఎర్ర దారంతో, గన్ని సంచులను కుట్టించాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హరి, ఏవో సుదర్శన్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడీఓ విజయలక్ష్మి, జిపిఓ ఆంజనేయులు, సంబంధిత ఉద్యోగులు, రైతులు, పాల్గొన్నారు.

## న్యాయవాదులు రక్షణ చట్టం తేవాలి



**నారాయణపేట నవంబర్ 11(జనం సాక్షి):**

న్యాయవాదుల సంరక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కోర్టు ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం కోసం అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు న్యాయవాదులు చేపట్టే పాదయాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. 12న బుధవారం న్యాయవాదులు అందరూ జిల్లా కోర్టు సముదాయంలో అన్ని కోర్టుల విధులను బహిష్కరించి పాదయాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,న్యాయవాదులు,రఘువీర్ యాదవ్ ,సీతారామారావు, మల్లికార్జున్,ఆకుల బాలప్ప,నారాయణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పాంతో అధిక లాభాలు

**జిల్లా సహకార అధికారి ప్రసాద్ రావు**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 11(జనం సాక్షి):**

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా సహకార అధికారి ప్రసాద్ రావు అన్నారు. మంగళవారం నారాయణపేట పిఎసియస్ ఆవరణలో ఆయిల్ పామ్ సాగులో వ్యవసాయదారులకు అవగాహన కల్పించారు. జిల్లా సహకార అధికారులు ప్రసాద్ రావు,జిల్లా అర్టికల్చర్ అధికారులు మాట్లాడుతూ పామ్ ఆయిల్ మొక్కలు ఎకరానికి 57 సబ్సిడీలో కేవలం ఒక్క మొక్కకు 20 రూపాయలు మాత్రమే లభిస్తుందని,డ్రిప్ పరికరాలపై ఎస్సీ ఎస్టీలకు ఉచితం ఓసీ బీసీలకు మాత్రమే 12 శాతం భరించాలని, బీసీలకు 90శాతం సబ్సిడీ 10 శాతం రైతు భరించాల్సిందనీ, ఒసిలకు ఐదు ఎకరాల పైన ఉన్న వారికి 80 శాతం సబ్సిడీ 20 శాతం రైతు భరించాల్సి ఉంటుందని వివరించారు. పంట సాగు వచ్చేవరకు నాలుగు సంవత్సరాలకు ఎకరానికి 4200రూపాయలు ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. పంట సాగు మొదలైనప్పటి నుండి 50 సంవత్సరాలు నెలకు రెండు సార్లు క్రాప్ కటింగ్ చేసుకోవచ్చని పంట ఒకటన్నకు 19682-రూపాయలు ధర ఉంటుందని తెలిపారు. రైతులు మరిన్ని వివరాలకు పిఏసియస్ నారాయణపేట వాటిని సంప్రదించి ఆయిల్ ఫాం సాగుకు మొగ్గు చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ ఆంజనేయులు,సంఘ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.



# పేటలో బిజెపి భారీ అర్ధనగ్న ర్యాలీ

**ఆస్పత్రి ఏర్పాటుకు వారం రోజుల డెడ్ లైన్ చేయకపోతే ఉద్యమం ఉధృతం బిజెపి హెచ్చరిక**




**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 11(జనం సాక్షి):**నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస వైద్యం అందించేందుకు వారం రోజుల్లో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు.ఆస్పత్రి చేయక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన ప్రదర్శన భారీగా నిర్వహించారు. ఈ అర్ధనగ్న నిరసన ర్యాలీ పళ్ల హనుమాన్ దేవాలయం నుంచి శివాజీ నగర్ ,సరాఫ్ బజార్ ,సెంటర్ చౌక్ ,మీదుగా మెయిన్ రోడ్, విరసా వర్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణస్వామి చౌరస్తా వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఏర్పడి 7 సంవత్సరాలు గడిచిందని జిల్లా ఏర్పడితే అభివృద్ధి చెందుతుందని ఈ జిల్లా సాక్షాతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఈ ప్రభుత్వం అడియాశలు చేసిందని అన్నారు.అభివృద్ధి చేయకపోగా ఇక్కడ ఉన్న ఒక్కో అభివృద్ధి పథకాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అభివృద్ధిని చోరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రానికి మంజూరు అయిన గెస్ట్ హౌస్ ,అగ్రికల్చర్ కాలేజీని తరలించి వెనుక బడిన నారాయణపేటకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. చివరకు ఏరియా ఆస్పత్రిని సైతం తరలించి జిల్లా కేంద్రంలో 70 వేల మందికి కనీస వైద్యం అందకుండా ప్రాణాలను తోడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న ఆస్పత్రిని 12 కిలో మీటర్లు దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి తరలించారని అన్నారు.జిల్లా ఏర్పడ్డాక ఏరియా ఆస్పత్రిని జనరల్ ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేశారని తెలిపారు.అయితే కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీకి ఆస్పత్రిని అనుసంధానం చేయాలని చెబితే ఏకంగా ఆస్పత్రిని తరలించి ప్రజలు వైద్యం నోచుకోకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సీఎం సొంత జిల్లాలో కనీసం ప్రథమ చికిత్సకు ప్రజలు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆస్పత్రి తరలించి 6 నెలలు గడిచిందని అప్పటి నుంచి పట్టణ ప్రజలతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కనీస వైద్యానికి నోచుకోక ఇప్పటి వరకు తమ దృష్టికి వచ్చిన 20 మంది సకాలంలో వైద్యం అందక మరణించారని తెలిపారు.ఆస్పత్రిని తరలించినప్పటి నుంచి బిజెపి అనేక ఉద్యమాలు చేపట్టిందని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పందన లేదని అన్నారు. బిజెపి ఉద్యమం చేసినప్పుడు మాజీ డిసిసి అధ్యక్షుడు ప్రెస్ మీట్ పెట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో 8 కోట్లతో ఏరియా ఆస్పత్రి నిర్మిస్తామని అంతేకాకుండా ఎమ్మెల్యే చొరవతో మరో కోటి పెంచి నిర్మిస్తామని ప్రకటించారని ఇప్పటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. ఇప్పటికే 20 మంది చనిపోయారని అక్కడ చ చ్చిన వారిని మాత్రం ఇక్కడ పోస్టు మార్టం కోసం పాత ఆస్పత్రికి తీసుకు వస్తున్నారని అన్నారు. ఈ ఆస్పత్రి పోస్టు మార్టం చేసేందుకే పనికి వస్తుందా .ఇంకెంత మంది చనిపోతే ఏరియా ఆస్పత్రి ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.కాగా పాలకులు ప్రైవేట్ ఆస్పత్రుల యజమానులు కుమ్మక్కు అయి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రులు నడిపిస్తున్నది ప్రభుత్వ డాక్టర్లే నని అందుకే ఆస్పత్రిని తరలించారని ఆరోపించారు. తక్షణమే ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఇది వరకు పాత బస్టాండ్ లో ఉన్న చిన్న పిల్లల ఆస్పత్రిలో వెంటనే ఏరియా ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.వారం రోజుల్లో ఆస్పత్రిని ప్రారంభించాక పోతే బిజెపి ప్రజల వెంబడి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆస్పత్రిని ఏర్పాటు చేసే వరకు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు కెంచే శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్రాములు,,పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ వెంకటయ్య**

**టేక్మాల్ నవంబర్ 11 (జనం సాక్షి)**



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 1,52,534 పాడి, పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ వెంకటయ్య పేర్కొన్నారు. అందులో భాగంగా టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో మంగళవారం జాతీయ పశువైద్య నియంత్రణ పథకంలో భాగంగా కుసంగి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమం జిల్లాలో నవంబర్ 14వరకు కొనసాగుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి పశువులలో వచ్చే అంటువ్యాధి అని, ఈ వ్యాధి వచ్చిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, అలాగే ఉత్పాదక శక్తి సైతం తగ్గిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. 3 నెలల పైబడిన పశువులకు, చూడి పశువులకు కూడా కచ్చితంగా టీకాలు ఇప్పించాలని తెలిపారు. వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కంటే నివారణే ముఖ్యమన్నారు. కాబట్టి పశు పోషకులు కచ్చితంగా తమ పశువులకు టీకాలు ఇప్పించాలని సూచించారు. మేలు జాతి పశు సంపద అభివృద్ధి, పశు గ్రాసం సాగు ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త, పశుపాకల పరిశుభ్రత, దూడలలో నట్టల నివారణ వంటి విషయాలపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారులు నాగరాజు, సౌమ్య, నాగార్జున పాటిల్, ప్రవీణ్, నిస్సీ జాయిస్, జూనియర్ వెటర్నరీ అధికారులు హన్మంతు, సతీష్ కుమార్, సిబ్బంది కృష్ణ, పరమయ్య, గోపాలమిత్ర రవి తదితరులు ఉన్నారు..

# పురాతనమైన ఆలయాలను కాపాడుకోవాలి

**కల్వకుర్తి నవంబర్ 11 (జనం సాక్షి) :** కల్వకుర్తి పట్టణంలోని శతాబ్దాల చరిత్ర గలిగిన గచ్చుబావి చాలాకాలంగా పాడుబడి ఉంది.పూర్తిగా మట్టితో కూరుకుపోయి చెత్తాచెదారంతో శిథిలావస్థలో గత వైభవం కోల్పోయి దీనావస్థలో ఉన్న గచ్చిబావికి పూర్వవైభవం తెచ్చే దిశగా పాటుపడాలని స్థానిక యువకులు సంకల్పించారు. అందులో భాగంగా ఈరోజు వివిధ హిందూ సంఘాలు స్థానిక యువజన సంఘాలతో సమావేశం ఏర్పరచుకొని రేపటి నుండి బుధవారం ఉదయం 6-7 నుండి ప్రతిరోజు ఒక గంట కేటాయించి స్వచ్ఛందంగా గచ్చుబావిని శుభ్రపరచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువతీ యువకులు పట్టణ పుర ప్రముఖులు అందరు కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.



# రాజీ మార్గమే.. రాజ మార్గం

- జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11(జనం సాక్షి)**
క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశంమని, రాజీ మార్గమే రాజా మార్గం లాంటిదని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు.ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు.
అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు.
రాజీ పడదగిన కేసులు.. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సైబర్ నేరాలకు సంభదించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, రూ.25 వేల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించడం జరిగిందని ఎస్పీ వివరించారు.

# మూసాపేట మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 11 (జనం సాక్షి)**
బీమూసాపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామం, కొమ్మిరెడ్డి పల్లె గ్రామంలలో ఐ.కె.పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్యాడి క్లీనర్, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్‌లను ఉపయోగించి చెత్త,తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని సూచించారు. నిర్ణీత తేమ శాతం,నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యానికి క్రమ పద్ధతి లో టోకెన్ లు అంద చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఏ రైతు మిల్లుకు రాకుండా చూడాలని ప్రతి రైతు బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని తొందరగా మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు.కొమ్మిరెడ్డి పల్లె గ్రామం ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ పనిచేసే విధానాన్ని పరిశీలించింది.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రం తనిఖీ

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 11 (జనం సాక్షి)**
మూసాపేట్ మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరి శీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై ఉన్న వర్ణమాలను, సరళ పదాలను, ఏబీసీలను. పిల్లలతో చదివించింది. అక్కడున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా వచ్చిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించింది పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని. గ్రామంలో అంగన్వాడీని తనిఖీ చేశారు. అంగన్వాడీ లోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు చారు లాగా ఉండడం వలన పప్పులో ఆకుకూర ఏంటిది? పప్పు ఇంత పల్చగా ఉంది ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు మంచి పోషకమైన ఆహారం అందించాలని పిల్లలకు, పౌష్టిక ఆహారం, గుడ్లు సక్రమంగా అంద చేయాలని, వారిని క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని,సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు కూర్చునేందుకు మ్యాట్ లు ఉన్నా ఉపయోగించక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్ వాడి ఆపరిశుభ్రంగా ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. నర్సింహులు,తహశీల్దార్ రాజు, మండల,గ్రామ అధికారులు తదితరులు ఉన్నారు





# కొనుగోలులో ఆలస్యం ఉండొద్దు

- 70 వేల 100 మెట్రిక్ట్ టన్నుల ధాన్యం కొనుగోలు
- అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 11 (జనం సాక్షి):**
ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కేంద్రాల నిర్వహకులకు సూచించారు. మెదక్ మండలం పాతూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్... కేంద్రం లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి... ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి... ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు. సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని.. వాతావరణ ప్రతికూల ప్రభావం వలన .వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రం లో ఉన్న ధాన్యం తడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు 70 వేల 100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. ఈ పరిశీలన లో అదనపు కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలను తరలిస్తున్న ఆటో బోల్తా







వివరాల్లోకి వెళితే పెద్ద కొత్తపల్లి మండలం సాతాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల వనరుల కేంద్రం నుండి సాతాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పార్ట్ 2 పాఠ్యపుస్తకాలను ఆటోలో తరలించేందుకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను బరువైన పుస్తకాలను మోయిస్తూ వినియోగించారు. కాగా బాచారం సమీపంలోని రాగానే ప్రమాదవశాత్తు టైరు పేలి బులేరో ఆటో బోల్తాపడింది. అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ లో విద్యార్థులను వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. 9వ తరగతి చదువుతున్న కార్తీక్, అశోక్, నాని, శివ అనే విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో శివ అనే విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులను మాత్రమే పంపించి పుస్తకాలు తీసుకురావడం జరిగిందని స్థానికు లు చెబుతున్నారు. అదేవిధంగా మండల విద్యాధికారి ఇట్టి సంఘటన తెలిసిన వెంటనే సెలవు పెట్టడం జరిగిందని, విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం కూడా మండలంలో ఇలాంటి సంఘటన జరిగితే మండల విద్యాధికారి నిమ్మకు నిరెత్తనట్టు ఉంటూ, ఇలాంటి సంఘటనలకు అతడే బాధ్యత వహించాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సాతాపూర్ ప్రధానోపాధ్యాయుని, మండల విద్యాధికారి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## సంతకాల సేకరణ విజయవంతం చేద్దాం

**- బీసీ జేఏసీ నాయకుల పిలుపు**

**జడ్చర్ల, నవంబర్ 11 (జనంసాక్షి) :** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాలలో చట్ట బద్దతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై ఈనెల 16వ తేదీన పట్టణంలోని సిగ్నల్ గడ్డ దగ్గర నిర్వహించే సంతకాల సేకరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిసి శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం బీసీ జేఏసీ కన్వీనర్ బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ చట్ట బద్దతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల అమలుకై నిర్వహించే సంతకాల సేకరణ కార్యక్రమం, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నిర్వహించే బీసీ చైతన్య సదస్సులు, ఆత్మీయ సమ్మేళనాలలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్ గౌడ్, లత, బీసీ జేఏసీ నాయకులు నడిమింటి శ్రీనివాసులు, ప్రనిల్ చందర్, శ్రీకాంత్, జహంగీర్ పాషా, రఘు నందన్ చారి, వెంకటేష్, నర్సింలు, శేఖర్, విజయ్, నిరంజన్, గోపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించండి రైతుల ఆవేదన



**వీపనగండ్ల, నవంబర్ 12 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరిలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ కు వినతి పత్రము రైతులు అందజేశారు. కొప్పునూరు సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా వరి కొనుగోలు కేంద్రం చేయాలని చిన్నంబాయి చౌరస్తాలో కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, డైరెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, డేగ శేఖర్ యాదవ్, సి ఓ నాగరాజుకు కు గోవర్ధనగిరి గ్రామ రైతులు మేకల వెంకటయ్య, తెలుగు హనుమంతు, మదగం మల్లయ్య, కుమ్మరి హనుమంతు, కుమ్మరి శంకర్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నప్పటికీ, రైతులు నెలల తరబడి ధాన్యం విక్రయించుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గతంలో కొప్పునూరు సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసేవారని, రెండు సంవత్సరాల నుంచి గ్రామంలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఒక మహిళా సంఘం కొనుగోలు సెంటర్లో విక్రయించుకోవడానికి కొనుగోలు ఆలస్యం వర్షాలు వచ్చినప్పుడు రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని రైతుల సౌకర్యార్థం కోసం అదనంగా కొప్పునూరు సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## పంచతంత్ర పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవం

**చేర్యాల నవంబర్ 11 (జనంసాక్షి) :** బాలల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ముందుగా పాఠశాలలో రైతు దినోత్సవం జరుపుకున్నారు. చిన్నారులు రైతువేషధారణలో వచ్చి అందర్నీ ఆకట్టుకున్నారు. రైతు జీవితం ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్టు వారి వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల మాట్లాడుతూ.. రైతు లేనిది రాజ్యం లేదు కాబట్టి రైతులు విశిష్టతను తెలియజేసి ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందకరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా బోధన చేయండి

**వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ పెట్టండి**

**ఆహారం కల్తీ కాకుండా చర్యలు తీసుకోవాలి**

**పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**





**సంగారెడ్డి ప్రతినిధి,నవంబర్ 11(జనం సాక్షి)**

రాబోయే వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా బోధన చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మంగళవారం పుల్కల్ మండల పర్యటనలో భాగంగా సింగూరు లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను (బాలుర ) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ను, కిచెన్ షెడ్ ను పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. బియ్యం సంచుల కింద బియ్యం తడవకుండా చెక్కలు వేసి వాటిపై బియ్యం సంచులు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచిం చారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం వచ్చిన స్కూలు యూనిఫామ్ క్లాత్ ను వెంటనే పంపి యూనిఫామ్స్ కుట్టించాలని సిబ్బందికి సూచిం చారు. పాఠశాలల్లో తాగునీటి వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 11 (జనం సాక్షి ):**

లోక్ అదాలత్ – ప్రజలకు త్వరగా న్యాయం అందించడానికి విలువైన అవకాశం అని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు. జిల్లా ఎస్పీ ప్రజలకు సూచిస్తూ చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు దారితీసే నిజమైన మార్గమని పేర్కొన్నారు. న్యాయ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు విధులు నిర్వర్తించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తమ కేసులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఎస్పీ అన్నారు.

# కరెంటు కోతకు శాశ్వత పరిష్కారం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**

**- నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ**

**కల్వకుర్తి నవంబర్ 11(జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి కరెంటు కోత ఎక్కువగా ఉండేది. గతంలో వెల్దండ మండలం రాచూరు సబ్ స్టేషన్ నుండి కరెంటు ఉండేది .వర్షాల కారణంగా గాలి వాళ్ళ రాత్రింబగులు కరెంట్ అంతరాయం ఏర్పడేదని దానివల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేదని దాన్ని దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ కల్వకుర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారి సహకారంతో కొన్ని సంవత్సరాలుగా వేచి చూస్తున్న కరెంటు కోతను కల్వకుర్తి నుండి యంగంపల్లికి 3పేస్ కరెంటు 24 గంటలు సదుపాయం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరు చేయడం జరిగింది. దానికి కృతజ్ఞతగా యంగంపల్లి గ్రామం తరుపున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# నేర్చుకున్నది ఆచరణలో పెడితేనే విజయం

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి డా.యం. ప్రియాంక**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 (జనం సాక్షి)**

విద్యార్థులు నేర్చుకున్న విషయాన్ని బాగా అర్థం చేసుకుని,దాన్ని నిరంతరం ఆచరణలో పెట్టినప్పుడే విజయాన్ని సులభంగా సాధిం చగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి డా.యం. ప్రియాంక తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా ఉపాధి కల్పన అధికారి డా.యం.( పియాంక మంగళవారం గట్టు మండలము, బోయలగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ,10వ తరగతి విద్యార్థులకు "చదువులో విజయం,జీవితంలో వివేకం"అనే అంశంపై మోటివేషన్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ విద్య అనేది మన జీవితానికి లభించిన మహా వరమని, చదువుకోవాలనే కోరిక బలంగా ఉంటే ఎలాంటి సబ్జెక్ట్ అయినా సులభమే అని విద్యార్థులను ప్రోత్సహించారు. విజయా నికి మార్గం నిరంతర కృషి, సమయపాలన, ఆత్మవిశ్వాసమని తెలిపారు.పరీక్షలు కేవలం మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం రాయాలని సూచించారు.డిజిటల్ సాధనాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. చదువుకు అనుకూలమైన వాతా వరణం, క్రమశిక్షణ, ప్రతి రోజూ పునశ్చరణ అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తదుపరి ఆమె మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని వంట సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న ప్రభుత్వం

**అకాల వర్షాలతో ఆగమైన రైతన్న**

**తక్షణమే విక్రయించిన ధాన్యానికి డబ్బులు చెల్లించాలి**

**మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య**



**నంగనూరు,నవంబర్ 11, (జనం సాక్షి)**
రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు రైతులు అమ్మిన ధాన్యానికి రైతుల అకౌంట్లోకి డబ్బులు పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం అని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మండిపడ్డారు నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ..ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు నంగునూరు మండలం వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించిన ధాన్యానికి రైతులకు డబ్బులు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ఎరువుల అందించి సమయానికి రైతులకు పెట్టుబడి అందించి ఆదుకున్నారని అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసేవారని టీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పాలిట శాపంగా మారారని పెట్టుబడి సాయం అందించడంలో ఆలస్యం నకిలీ విత్తనాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి తోడు అకాల వర్షాలతో పంట నష్టపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఉపయోగకపై పెట్టిన శ్రద్ధ రైతులపై పెట్టడం లేదని మండిపడ్డారు రైతుల కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఓట్లు కావాలి రైతులు పండించిన పంట ధాన్యం విక్రయించిన ఇప్పటికీ డబ్బులు అందకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు చక్రవర్తి రంగు రాజు గౌడ్ చలికాని మల్లేశం కొల వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మక్తల్‌లో ఘనంగా యూనియన్ బ్యాంక్ ఫౌండేషన్ డే

**మక్తల్, నవంబర్ 11 (జనంసాక్షి)**
యూనియన్ బ్యాంక్ మొదలై 107 సంవత్సరాలు పూర్తయినందున మక్తల్ యూనియన్ బ్యాంకు లో వేడుకలు యూనియన్ బ్యాంకు ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకును ఎంతో అందంగా బెలూన్స్‌తో ఏర్పాటు చేశారు. బ్యాంకు ఎంప్లాయిస్, బ్యాంకు యొక్క వినియోగదారుల సమక్షంలో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ బ్యాంకు సేవలు అందరూ సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. బ్యాంకు అభ్యున్నతికి తాను ఎంతో కృషి చేస్తానని అన్నారు. ఇన్ని సంవత్సరాలపాటు బ్యాంకు వినియోగదారులు బ్యాంకు ఎంతో సహాయ సహకారాలు అందించారు. ఇకమీదట ఇలాగే కొనసాగాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, రైతులు, బ్యాంకు వినియోగదారులు పాల్గొన్నారు

## కల్వకుర్తి మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

**- కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ శివరాం డాక్టర్ యశోద బాయి**



**కల్వకుర్తి నవంబర్ 11(జనం సాక్షి)**
కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో మహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్చులా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కడల మల్లేష్ సంతోష్ , మాజీ ఉపసర్పంచ్ మదన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం,దున్న భాస్కర్, కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాం సర్కార్, గ్రామ పెద్దలు వజ్ర లింగం, పల్స జంగయ్య గౌడ్, తాంద్ర తిరుపతి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయడం జరిగింది .అదేవిధంగా మహిత హాస్పిటల్ హాస్పిటల్ వారు అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత మార్చల గ్రామంలో దాదాపుగా 400 పైచిలుకగా మందికి ఉచితంగా వైద్య సేవలు చేసి వారికి మందులు ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా మార్చాలా గ్రామం తరపున ఉచిత సేవలందించిన మహిత హాస్పిటల్ వారికి మార్చాలా గ్రామం తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



# వడ్లను కల్లాల దగ్గరే కొనుగోలు చేయాలి

**కలెక్టర్‌కు రైతుల వినతి**

**మాగనూర్ నవంబర్ 11 (జనం సాక్షి)**
వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలంటే ఇబ్బందులకు గురి అవుతున్నామని అధికారులే కల్లాల వద్దకు వచ్చి వడ్లు కొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు రైతులు విన్నవించారు. మంగళవారం మండలం లోని వడ్వాట్, అమ్మపల్లి, అడివి సత్యారం ,వరి కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ కొనుగోలు కేంద్రం వద్దకే తీసుకు వచ్చిన తర్వాతనే తేమ శాతం చెక్ చేసి తీసుకు వెళ్తామని చెప్పారు. రైతులు ఆ విధంగా చేయడం వల్ల ఇబ్బంది కలుగుతుందని అంతేకాకుండా తేమ శాతాన్ని సడలించి, లారీలు ఎక్కువగా పంపించి ధాన్యం బస్తాలు త్వరగా తీసుకెళ్లేటట్టు చేయాలని, అంతేకాకుండా యాసాంగి పంట బోనస్ తో పాటు ఈ పంట బోనస్ కూడా వెంటనే వచ్చేటట్టుగా చూడాలని విజ్ఞప్తి చేశారు. గతంలో లారీల డ్రైవర్లు 5000 నుంచి 10000 వరకు తీసుకోవడం జరిగిందని రైతులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అందుకు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవరికీ కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వ వద్దని చెప్పారు.ఎక్కువ మొత్తంలో ఇక్కడ ధాన్యం ఉండటం వలన స్థలం సరిపోక పోవడం చేత వేరే దగ్గర రైతులు ఆరబోశారని ఇక్కడే సబ్ సెంటర్ ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు చెప్పడంతో కలెక్టర్ స్పందిస్తూ రైతులు మరొక దగ్గర ధాన్యం పోసిన స్థలాన్ని పరిశీలించి అక్కడ నుండి కూడా వరి ధాన్యం తీసుకెళ్లే టట్టు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రానికి ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం విక్రయానికి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. సన్న రకం బియ్యం సెంటర్‌లో గన్ని బ్యాగ్‌ల ఎన్ని ఉన్నాయని కలెక్టర్



ప్రశ్నించగా 15 వేల బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. రెండేసి కేంద్రాలు ఉన్న చోట కూలీలను పురమాయించాలని ఆమె సూచించారు. అన్ని కేంద్రాలలో తప్పనిసరిగా వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, కొనుగోళ్లకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రతి అధికారి స్థానికంగా ఉండాలన్నారు. సన్న రకం బియ్యం బస్తాలపై ఎస్ అని రాయాల న్నారు. అలాగే సంచులలో ధ్యానం నింపిన తరవాత ఎర్ర దారంతో సంచులను కుట్టించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్, తాహసిల్దార్ సురేష్ , వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ,సహకార సంఘం అధ్యక్షులు వెంకటరెడ్డి, ఏఈఓ శివ, అమ్మపల్లి, కొల్పూరు పుంజునూర్ ,అడివి సత్యారం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మూతపడే పరిస్తితిల13 గడినాడు కన్నడ పాఠశాలు

**- కర్ణాటక రాయచూరు జిల్లా అధికారి, విద్యాధికారికి, వినతి పత్రం సమర్పించిన కృష్ణ విద్యార్థుల సంఘం**

**కృష్ణ, నవంబర్ 11 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణా మండలం పరిధిలోని 13 గడినాడు కన్నడ పాఠశాలలు ఉన్నాయి ఇక్కడి పాఠశాలలు 50 సంవత్సరాల నుండి కర్ణాటక ప్రభుత్వం నుంచి ఎలాంటి చదువుపరంగా, ఉద్యోగపరంగా, మౌలిక వసతులు కల్పించక పోయిన ఇక్కడి పాఠశాలలు కన్నడ మాధ్యమంలోనే బోధన చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో కన్నడ మాధ్యమం విద్యార్థులు అటు తెలుగు, ఇటు కన్నడ, చదివిన ఫలితం లేకుండా పోయింది. 10 వ తరగతి తరువాత విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కర్ణాటకకు వెళ్లిన అక్కడి ప్రభుత్వం హాస్టల్, స్కాలర్షిప్, బస్ పాస్‌ల, ఉద్యోగంలో ఎలాంటి రిజర్వేషన్ ఇవ్వకున్న ఇక్కడి పాఠశాలలు మాత్రం కన్నడ మాధ్యంలోనే కొనసాగుతున్నాయి. తమకు అన్యాయం జరుగుతుందని విద్యార్థులు చెబుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు. కర్ణాటక ప్రభుత్వం ఉద్యోగంలో 5శాతం, నాగరిక సేవా చట్టం 1977 కి సవరణ చేసి నియమం 9 (1) (సి) చేర్పించడం జరిగింది. అమల్లోకి తెచ్చిన అది ఇంతవరకు కాగితాలకే పరిమితమయింది .5శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కర్ణాటకలోని రాయచూరు జిల్లాధికారి కే నితీష్, కు వినతి పత్ర సమర్పించారు,రాయచూరు రేడియో కేంద్రం, జిల్లా విద్యాశాఖ విద్యాధికారి



డాక్టర్ ఈరన్న కోసిగి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒక ఉద్యోగంలో 5శాతం నాగరిక సేవా రిజర్వేషన్ ఇవ్వక పోతే ఇక్కడి కన్నడ మాధ్యమం 13 పాఠశాలలను మూసివేసే పరిస్తితి ఉంటుందని విద్యార్థుల సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కన్నడ మాధ్యమం పాఠశాలలు మూత పడకుండా కన్నడ చదివిన వారికి ఉద్యోగాలు లభించేలా తెలంగాణ ప్రభుత్వం,కన్నడ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యు భీమశంకర్ , మహేష్ నాయక్, మహేష్ పూజారి, హనుమంతు, కావేరి, మంజుల,గడినాడు కన్నడ అభివృద్ధి అధ్యక్షులు రామలింగప్ప కున్సి, నిజాముద్దీన్, నాగభూషణ్, పాల్గొన్నారు.



## కోడుగల్ విద్యార్థి అంబిక రాష్ట్ర స్థాయికి ఎంపిక

**జడ్చర్ల, నవంబర్ 11 (జనంసాక్షి):** టీశాట్, తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన, టాలెంట్ టెస్ట్ పోటీలను మంగళవారం కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. వక్తృత్వ పోటీలలో మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంబిక ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏఎంఓ దుంకుడు శ్రీనివాసులు, హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజా గంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అనంతప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, జడ్చర్ల మండల విద్యాధికారి మంజులా దేవి, స్టేట్ కౌన్సిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, గైడ్ టీచర్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు అభినందించారు.

## శిరసనగండ్ల ఆలయ అభివృద్ధి పనులకు పరిశీలన





**చారకొండ,నవంబర్11(జనంసాక్షి)** మండలంలోని శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని తెలంగాణ టూరిజం డిఈ పర్శవేది గౌడ్,నాగార్జున గౌడ్,శ్రీ వెన్ కన్సల్టెంట్స్ ఆర్చిటెక్చర్ రమణారావు,మహేష్ లు మంగళవారం ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ టూరిజం శాఖ నుండి రూ. 2 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఆలయ ఆవరణంలో సంతోష్ భవనంలో 18 గదులకు మరమ్మతులు,దేవాలయం దిగువన 12 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు కోనేరు అభివృద్ధి చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ ప్రతిపాదనలు సంబంధిత అధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేరం రామశర్మ,ఆలయ ఈవో ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, నాయకులు కళ్ళు సురేందర్ రెడ్డి,అర్చకులు మురళీధర్ శర్మ,లక్ష్మణ్ శర్మ, ఆనంద్ శర్మ,కోదండరామశర్మ, మేనేజర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ ఆద్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**ఊర్కొండ నవంబర్ 11 (జనం సాక్షి)**

మండల పరిధిలోని ఊర్కొండ పేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ వాడకట్టు సంపత్ కుమార్ జన్మదిన సందర్భంగా మంగళవారం రోజు విద్యార్థులకు 50 లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. అదేవిధంగా తాండ్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 50 పుస్తకాలను వితరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం, క్లాస్మేట్ క్లబ్ జిల్లా కార్యదర్శి శోభన్ బాబు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళ హత్య కేసును చేధించిన పోలీసులు





మృతురాలు లక్ష్మిని నేరస్తుడు బెట్టింగ్ అప్పులు కట్టుకునేందుకు డబ్బులు అడగగా డబ్బులు ఇప్పుడు లేవు కొద్దిరో జులు అయ్యాక ఇస్తానని లక్ష్మీ చెప్పడంతో లక్ష్మీ మెడలో వున్న బంగారు పుస్తెలతాడును చూసి ఎలాగైనా ఆమెను చంపి ఆ గొలుసును దొంగలిం చి అమ్మి వాటితో అప్పులు కట్టుకోవాలని అను కుని బలంగా చేతులతో మృతురాలిని వెనకకు నెట్టగా ఆమె వెళ్ళకిలా పడిపోగా గొంతు నులిమి హత్య చేసిన ఆమె మెడలో వున్న బంగారు పుస్తెలతాడు ను దొంగలించి వెళ్లిపోయాడని ఎస్పీ తెలిపారు. నేరస్తుడు శంషాబాద్‌లో వున్న మిత్రుడి దగ్గరికి వెళ్లి భార్య నాన్నమ్మది గొలుసు కరిగించి ఇవ్వమని అడగగా తన స్నేహితుడు బిస్కెట్ రూపంలో మార్చి ఇచ్చాడు. బంగారు బిస్కెట్‌ను హైదరాబాద్ ఉప్పరగూడలో అమ్మగా వచ్చిన నాలుగు లక్షల అరవై వేల రూపాయల నగదును నేరస్తుడు తీసుకుని కొంత అప్పులు కట్టుకుని భార్యకు ఖమ్ములు కూడ చేయించినట్టు ఎస్పీ తెలిపారు. నిందితుడి నుండి రెండు లక్షల ముప్పై మూడు వేల అయిదు వందల రూపాయల నగదు, ఒక స్కూటీ, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. నిందితుడు రామిరెడ్డిపై గతంలో గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో బెట్టింగ్ కేసు కూడ ఉన్నదని ఎస్పీ తెలిపారు. కేసును చేధించిన పోలీసులను జిల్లా ఎస్పీ రివార్డు లను అందచేస్తూ అభినందించారు. అదనపు ఎస్పీ శంకర్, డి.ఎస్.పి మొగులయ్య, సిఐ టంగు టూరి శీనుతో పాటు గద్వాల నియోజకవర్గంలోని ఆయా పోలీస్ స్టేషన్లో చెందిన ఎస్సైహెచ్వోలు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ఆటోలో రవాణా చేస్తే కఠిన చర్యలు

<u>ఎస్సై వెంకటేశ్వర్లు</u>

**నారాయణపేట నవంబర్ 11(జనం సాక్షి):** పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకుంటే కఠిన చర్యలు తప్పవని నారాయణ పేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పరమతికి మించి ఆటోలో విద్యార్థులను తీసుకెళ్తున్న 06 ఆటోలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలపై డ్రైవర్లకు అవగాహన అవగాహన కల్పిస్తు ఎస్సై తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడరాదని సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం టౌన్ ఎస్సైవెంకటేశ్వర్లుఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో స్కూల్ విద్యార్థులను అధిక సంఖ్యలో ఆటోల్లో తరలిస్తున్న ఆరుగురు ఆటో డ్రైవర్లను గుర్తించి, వారిపై 06 కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటే శ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు పిల్లల



ప్రాణల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ చేయరాదని పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడరాదు ఎస్సై హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తల్లిదం డ్రులు తమ పిల్లల భవిష్యత్తును, భద్రతను దృష్టిలో ఉంచుకుని పరిమితికి మించి ఆటలలో స్కూల్లకు పంపరాదని కోరారు. ఆటో డ్రైవర్లు వాహనాలలో స్కూల్ విద్యార్థులను ప్యాసింజర్లను తీసుకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, మితిమీరిన వేగంతో ప్రయాణించ రాదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గాయత్రి , ఏఎంవీఐ సాయి తేజ రెడ్డి, ఏ ఎస్సై అంజయ్య, పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# భవిష్య భారత్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

**గట్టు, నవంబర్ 11 (జనం సాక్షి)**






గట్టు మండలం చాగదోన గ్రామంలో భవిష్య భారత్ ఎల్టిఐ మైండ్ ట్రీ ఆధ్వర్యంలో మానసిక రోగులకు సంబంధించిన వైద్య పరీక్షలు గ్రామంలో నిర్వహిం చారు. మానసిక వైద్య నిపుణులు అనేది మానసిక ఆరోగ్య రుగ్మతలు, భావోద్వేగ సమస్యలు మరియు ప్రవర్తనా సమస్యల నిర్ధారణ, చికిత్సలో నైపుణ్యం కలిగిన వైద్యులు ప్రదీప్ కుమార్ గారు మాట్లాడు తూ రోగుల లక్షణాలను అర్థం చేసుకోవడం, మద్దతు అందించడం, మందుల నిర్వహణ, మానసిక చికిత్స టాక్ థెరపీ, కాగ్నిటివ్ బిహేవి యరల్ థెరపీ సిబిటి, ఎలక్ట్రో కన్వల్సివ్ థెరపీ ఈ సిటీ వంటి చికిత్సా పద్ధతులు చేపడతారు అన్నారు. ముఖ్యంగా, మానసిక వైద్య విధానంలో అనేక పరీక్షలు ఉంటాయి :రోగి చరిత్రను తీసుకోవడం మానసిక ఆందోళన, భావోద్వేగ, ప్రవర్తనా సమ స్యలు శారీరక పరీక్షలు మానసిక ఆరోగ్యం మీద ప్రభావం చూపే శారీరక పరిస్థితులను తెలుసుకోవడం) మానసిక స్థితి పరీక్ష మెంటల్ స్టేటస్ ఎగ్జామినేషన్ మానసిక స్థితి, జ్ఞానం, భావోద్వేగ స్థితి, ప్రవర్తనలను అర్థం చేసుకోవడం అవసరమైతే రక్తపరీక్షలు, మెదడు స్కాన్లు చేయడం ఎం.ఆర్.ఐ సిటీ స్కాన్ వంటి ఆధారిత పరీక్షలుపరీక్షల తర్వాత వ్యక్తిగత చికిత్సా ప్రణాళిక రూపొందించడం మానసిక వైద్య నిపుణుల పరీక్షలు సాధారణంగా వారి అనుభవం, రోగి స్థితి ఆధారంగా విభిన్నంగా ఉంటాయి అన్నారు. మందుల నిర్వహణ, టాక్ థెరపీ, కొన్ని సందర్భాల్లో ఈ సిటీ వంటి చికిత్సలను సూచించవచ్చును అని తెలిపారు. మానసిక రుగ్మతలు ఉదా: ఆందోళన, డిప్రెషన్, బైపోలార్ డిజార్డర్, పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ పి టి ఎస్ డి, స్కిజోఫ్రేనియా తదితరాలకు ఈ నిపుణులు చికిత్స అందిస్తారు. ఇది వ్యక్తిగత మానసిక ఆరోగ్య పరీక్షల సమగ్ర అవగాహన మరియు చికిత్స పద్ధతుల గురించిన ఉపయోగపడుతాయి అన్నారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు జిలాని, స్టాఫ్ నర్స్ రాగిణి, లవ్లీవిడ్ ఆఫీసర్ అక్బర్, ప్రోగ్రామ్ సపోర్టింగ్ ఆఫీసర్ మునిస్వామి, ఫీల్డ్ కోఆర్డినేటర్ హలీం పాష, పీహెచ్సీ సంబంధించిన శిరీష, ఎం.ఎల్ హెచ్ పి ఆశ వర్కర్ సి ఓ వినీత, లక్ష్మన్న, చిరంజీవి,తదితరుభవిష్య భారత్ ఎల్టిఐ మైండ్ ట్రీ ఆధ్వర్యంలోమానసిక రోగులకు సంబంధించిన వైద్య పరీక్షలు చాగదోన గ్రామంలో నిర్వహించారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**- ఓటమి ముగింపు కాదు, విజయానికి నాంది - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11(జనంసాక్షి):** క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.
ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల తెలంగాణ గిరిజన ఆశ్రమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 6వ గిరిజన జోనల్ స్థాయి క్రీడలను గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కల్వకుర్తి వేదికగా మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు, అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పోటీలు గెలవడం లేదా బహుమతులు అందుకోవడం కోసం కాకుండా, జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరణగా ఉండాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.
విద్యార్థులు క్రీడలను కేవలం పాఠశాల స్థాయిలో మాత్రమే పరిమితం చేయకుండా, భవిష్యత్తులో కూడా క్రమంగా కొనసాగించాలని సూచించారు. క్రీడలు జీవితంలో ఎంతో ముఖ్యమైన భాగమని, అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన వివరించారు.క్రీడాభ్యాసం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని, క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమేనని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్నేహభావాన్ని అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. నేడు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, మరింత సాధన చేసి విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, తహసీల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, పీఈటీలు, క్రీడా కారులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మెరిసిన శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 69వ ఎస్.జి.ఎఫ్ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ ఎంపికలు నిర్వహించడం జరిగింది.ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎర్రవల్లి సిబిఎస్ఇ శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ అభినందించారు. జో గులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ ఉత్తనూర్ గ్రామంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడా ఎంపికలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి.
ఈ ఎంపికల్లో జిల్లాలో ఉన్న శ్రీ సరస్వతి ఇంటర్నే షనల్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 ఇయర్స్ భాగంలో నలుగురు బాలురు విష్ణువర్ధన్ 8వ తరగతి, కార్తీక్ 8వ తరగతి,చరణ్ 8వ తరగతి నరేంద్ర 9వ తరగతి ఎంపిక కావడం జరిగింది. అండర్ 17 విభాగంలో నలుగురు బాలురు చరణ్ బాబు 10వ తరగతి,శివ 10వ తరగతి, మేఘనాథ్ 10వ తరగతి,సాత్విక్ 9వ తరగతి ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి అద్భుతమైన ఆటతీరు చూపించారు. ఎంపికల ద్వారా మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాబోయే ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీలలో జోగులాంబ గద్వాల జిల్లా తరపున పాల్గొననున్నారనీ నిర్వహణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి, మండల విద్యా అధికారి, బాస్కెట్‌బాల్ కోచ్‌లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి**
**- పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్**

**చిన్నంబావి నవంబర్ 11 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ మొక్కజొన్న 14 శాతం తేమ వచ్చేంతవరకు ఎండబెట్టి కేంద్రానికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. క్వింటాలుకు 2400 రూపాయలను ప్రభుత్వం ఇస్తుందని దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవాలని అన్నారు. కేంద్రానికి మొక్కజొన్నను తీసుకువచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ లను వెంట తీసుకురావలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్లు దేగ శేఖర్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలపై అవగాహన సదస్సు



**తూప్రాన్ నవంబర్ 11(జనం సాక్షి):** సైబర్ నేరాల వల్ల ప్రతిఒక్కరూ జాగ్రత్త ఉండాలని తూప్రాన్ చేసే శివానంద తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటయిపల్లి, తూప్రాన్ మండల్, మెదక్ జిల్లా యందు జిల్లా పోలీస్ కళా బృందం వారిచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు. సిద్దిరాములు సార్ అధ్యక్షతన, పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అవగాహన, రోడ్డు భద్రత, బాల్య వివాహల నివారణ అనే అంశాలపై స్థానిక తూప్రాన్ ఎస్సై శివానంద్ మెదక్ ఎస్పీ ఆఫీస్ హెడ్ కానిస్టేబుల్ సురేందర్ ఆధ్వర్యంలో చక్కని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా 9, 10 తరగతుల విద్యార్థులు ఎలాంటి పొరపాట్లు, తప్పటడుగులు వేయకుండా, వ్యాసనాలకు బానిస కాకుండా ఉండటానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. డ్రగ్స్ వల్ల అనర్థాలు, సైబర్ నేరాల వల్ల జరిగే నష్టాలు, రోడ్డు భద్రత, బాల్య వివాహలపై చాలా చక్కని మేల్కొలుపు కార్యక్రమాన్ని వారి అభినయంతో, పాటలతో, ఆటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు చాలా బాగా అర్థం చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక తూప్రాన్ ఎస్సై శివానంద్ మరియు మెదక్ జిల్లా పోలీస్ కళా బృందం ఇంచార్జ్ సురేందర్, సభ్యులు జనార్ధన్, ఇస్సాక్, అదేవిధంగా పాఠశాల ప్రాధానోపాద్యాయులు సిద్దిరాములు, ఉపాధ్యా యులు శివకుమార్, వసుధ, రతన్, రవీందర్, జ్యోతి, వెంకటేశం పాల్గొన్నారు.



# అందె శ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

**కవి రచయిత దేవులపల్లి రమేశ్**



**నంగునూరు, నవంబర్ 11 (జనం సాక్షి)**
తెలంగాణ సాహిత్య శిఖరం, తెలంగాణ ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం సాహితీ లోకానికే కాకుండా తెలంగాణ ఉద్యమ చరిత్రకు తీరని లోటు అని నంగునూర్ మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత దేవులపల్లి రమేశ్, అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో అందెశ్రీ రాసిన గేయాలు తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింప చేసిన చేసిన గొప్ప సాహిత్య యోధుడు అందె శ్రీ. నిత్యం పేదల పక్షాన గొంతుకగా వినిపించిన మట్టి మనిషి, అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, తెలం గాణ రాష్ట్ర అధికార గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం " గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని, అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సంజయ్ గౌడ్, తెలుగు రాజశేఖర్,కవి, రచయిత గడ్డం లింగ స్వామి, తెలుగు రాజశేఖర్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ పొందకుండా వాహనాలు నడపవద్దు

ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయడం, వాహనాన్ని వేగంగా నడిపి అకస్మాత్తుగా బ్రేకులు వేయడం,యువత స్టంట్ లు చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల భారత దేశంలో ప్రతి నాలుగు నిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, యూటర్న్ ఎక్కడ తీసుకోవాలి, జీబ్రా క్రాసింగ్, డివైడర్ టర్న్ తదితర రోడ్డు నిబంధనల పై యువత అవగాహన కలిగి వుండాలని సూచించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు తెలియకపోవడం, తెలిసిన వాటిని పాటించకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. మన దేశంలో సంవత్సరానికి 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని వెల్లడించారు. తల్లిదండ్రులు, భాగస్వామి మన రాకకోసం ఎదురు చూస్తుంటారని, ఎదురుచూపు విశాకరం గా మారిపోవద్దని యువతను హెచ్చరించారు. యువత ట్రాఫిక్ నిబంధనల పై శిక్షణ పొందటమే కాకుండా తమ జూనియర్లకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సి.ఐ, స్టేషన్ హౌజ్ అధికారులు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు అవగాహన సదస్సులో హాజరయ్యారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 11(జనం సాక్షి):** స్వాతంత్ర్య సమరయోధుడు కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నివాళి అర్పించారు. దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు.ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఎం ఏ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ సిబ్బంది, మైనార్టీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## చిన్నారుల్లో సృజనాత్మక ప్రతిభ మెరిసింది

**తూప్రాన్, నవంబర్ 11 (జనం సాక్షి):**
తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో పీస్ పోస్టర్ కాంటెస్ట్‌ను చిల్డ్రన్స్ డే సందర్భంగా ముంద స్తుగా ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.ఆర్.కే. వందన, వైస్ ప్రిన్సిపాల్ గౌసియా బేగం నాయకత్వంలో నిర్వహించిన ఈ చిత్రలేఖనం పోటీలో మొత్తం 64 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి పి. స్వప్న, ద్వితీయ బహుమతి జే. అశ్విత, తృతీయ బహుమతి పి. నిత్యశ్రీలు సాధించారు. విజేతలకు తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఇంగ్లీష్, తెలుగు నిఘంటువులు బహుమతులుగా అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ గుప్త మాట్లాడుతూ, "లయన్స్ ఇంటర్ నేషనల్ నియమ నిబంధనల ప్రకారం 11 నుండి 13 ఏళ్ల వయస్సు గల విద్యార్థినిలు పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శి ంచారు. వారి చిత్రాల్లో నిగూఢ మేధోసంపత్తి, సృజనాత్మకత ప్రతిబింబించాయి. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాము" అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డా. జానకిరామ్ సి.ఆర్., లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వందన, వైస్ ప్రిన్సిపాల్ గౌసియా బేగం, వార్డెన్ టి. సుప్రజ, జి. సునీత, శ్రీవల్లి పాల్గొన్నారు.



## ఘనంగా రేబిస్ దినోత్సవం

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 11 (జనం సాక్షి)**
అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ గద్వాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు రేబీస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినదనీ,ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యా యులకు ప్రపంచ వ్యాప్తంగా రేబిస్ అనే వ్యాధి ఎలా విజృంభిస్తుందని, నివారణ ఎలా కుక్కలు కరిస్తే మొట్టమొదట ప్రాథమికంగా చేయాల్సిన పనులు చర్యలు ఏంటి, అనేదానిపై పశుసంవర్ధక శాఖ డాక్టర్లు వివరించడం జరిగినదనీ, ఈ వ్యాసరచనల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు, పంపిణీ చేస్తూ , మొదటి,రెండవ,మూడవ ,బహుమతు లుగా మెమెంటోలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు డాక్టర్ నందమూరి వెంకటరాజు, డాక్టర్ యం.యామిని సాయి, డాక్టర్ పి.వరలక్ష్మి,డాక్టర్ బి.ఆర్పిత,డాక్టర్ ఆర్. ప్రియాంక, జూనియర్ అసిస్టెంట్ భీమయ్య, పాఠశాల ప్రత్యేక అధికారి శేషన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కశిలలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




**మానవపాడు, నవంబర్ 11 (జనం సాక్షి) :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తక్కశిల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా, ఉండవల్లి మండలం, తక్కశిల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. తక్కశిల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కి 61 గ్రంథాలు బహూకరిం చడం జరిగింది.త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుందని, ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నా ము అని, మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తక్కశిల ఉత్సవ నిర్వాహకుడు, తక్కశిల కమిటీ అధ్యక్షుడు జి వెంకట రాముడు, ఉపాధ్యక్షుడు జి కృష్ణ, సభ్యులు భాస్కర్ రెడ్డి, వెంకటేష్, బీచుపల్లి పురుషోత్తం శ్రేష్టి, శ్రీనివాస్ రెడ్డి, హుజూరు, సాయి శంకర్, రవి మొదలైన వారు పాల్గొన్నారు.

# సొంత నిధులతో వ్యవసాయ భూములకు రోడ్డు మరమ్మతులు

**సుమారు నాలుగు కిలోమీటర్లు**

**రైతులు బాగుంటేనే ఊరు బాగుంటుంది**

**రైతన్నలకు భవిష్యత్తులో మరింత అండగా ఉంటా**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ గౌడ్**

**కొండాపూర్ నవంబర్ 11 (జనం సాక్షి)**
మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామ నికి చెందిన కాంగ్రెస్ సీనియర్ యువనేత గౌండ్ల ప్రశాంత్ గౌడ్ మరొసారి తన సేవా గుణాన్ని రైతుల పట్ల చూపించారు. గ్రామంలోని వ్యవసాయ భూముల నుండి పండించిన పంటలు తీసుకురావడానికి రైతన్నలు తొవ్వలు సరిగ్గా లేక ఎంతో ఇబ్బందిపడుతు న్నారు. ట్రాక్టర్ వరి మిషన్లు తిరగాలంటే ఇబ్బందికరంగా ఉందని అక్కడి రైతులు అందరూ కలిసి ప్రశాంత్ గౌడ్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో ఎర్ర కాలువ నుంచి సుమారు 4 కిలోమీటర్ల రోడ్డు పనులు వెంబడే రైతులతో కలిసి పనులు ప్రారంభించారు. తోవ ప్రక్కన ఉన్నటువంటి మొక్కలను తొలగించి రోడ్డు పూర్తిగా గుంతలుగా ఉండడంతో మొరం వేయాడానికి అందుకు గాను తన వంతుగా యాభై వేల రూపాయలువారికీ అందజేశారు. యువ నాయకుడు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ నా గ్రామ రైతన్నలకు భవిష్యత్తులో మరింత అండగా ఉంటానని రైతు బాగుంటేనే ఊరు బాగుంటుందని మునుముందు గ్రామ చెరువు కట్ట మరమ్మతులు కూడా త్వరలోనే మొదలు పెడుతనని తోగర్ పల్లి చెరువు కట్ట సుందరికరణ చేయాలనేది నా ఆశయం దానికి కావలిసిన నిధులు కూడా త్వరలో నే సమాకూర్చి పనులు ప్రారంభించడం జరుగుతుంద గ్రామంలో ఇబ్బందికరంగా ఉన్నటువంటి రోడ్డు పనులు త్వరలో చేయిస్తానని జిల్లా పరిషత్ స్కూల్ దగ్గర నుంచి సమాధుల వరకు రోడ్డు పూర్తిగా గుంతలతో ఉంధని అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఉందాని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని త్వరలో పూర్తి



మరమ్మతులు నా సొంత నిధులతో చేపిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు రైతలందరికి ఎల్లవేళలా నా సపోర్ట్ ఉంటుందనీ భరోసా ఇచ్చారు. షబ్బీర్, షరీఫ్,రియాజ్,నగేష్ పంతులు, తదితరులు పాల్గొన్నారు.